బల్దియాలో కరపత్రాల కలకలం

ఆరేళ్ల జమ, ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

వరంగల్, జూన్ 27 : బల్దియా ఉద్యోగ, కార్మిక జేఏసీ నాయకులపై కరపత్రాల పంపిణీ కార్పొరేషన్‌లో కలకలం సృష్టించింది. ఏప్రిల్ 30 వరకు జేఏసీ అధ్యక్షుడిగా ఉన్న గౌరీశంకర్, ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రీను, కోశాధికారి బొట్ల రమేశ్‌పై కరపత్రంలో మిగతా జేఏసీ నాయకులు ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రతి సంవత్సరం ముద్రించే డైరీ, క్యాలెండర్ పేరిట వ్యాపారులు, కాంట్రాక్టర్లు, ఇతర వర్గాల నుంచి వసూళ్లు చేసింది ఎంత? ఖర్చు చేసింది ఎంత? అని లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. యూనియన్ సిల్వర్ జూబ్లీ వేడుకల పేరిట బ్యాంక్ నుంచి డ్రా చేసిన రూ. 2.50 లక్షల లెక్కలు చెప్పాలన్నారు. 10 రోజుల్లో వీటికి సంబంధించిన లెక్కలు నివేదించాలని కరపత్రంలో డిమాండ్ చేశారు.

నేడు డయల్ యువర్ హనుమకొండ డీఎం

హనుమకొండ చౌరస్తా, జూన్ 27 : డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట, ఖిలావరంగల్, ధర్మసాగర్, వేలేరు, జమ్మికుంట, కమలాపూర్, సంగెం, ఐనవోలు, జఫర్‌గఢ్, వర్ధన్నపేట మండలాల పరిధిలోని ప్రజలు తమ సమస్యలపై సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 99592 26049 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

రేపు వరంగల్ ఐటీఐలో అప్రెంటీస్‌షిప్ మేళా

హనుమకొండ చౌరస్తా, జూన్ 27 : వరంగల్‌లోని ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 29న అప్రెంటీస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జూమ్లానాయక్ తెలిపారు. గజ్వేల్‌లోని రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్, హైదరాబాద్ వరుణ్ మోటర్స్ కంపెనీ పాల్గొంటాయని, ఎంపికైన వారికి శిక్షణ కాలంలో స్టైఫండ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JAYASHANKAR BHUPALPALLY
O.S.No. 247 of 2023
Between:
Sunkara Govardhan Rao ...Plaintiff
And
Namani Naveen and others ...Defendants
COURT NOTICE
To,
Defendant No.2 - Namani Yugender, S/o: Late Sri Laxmi Narsaiah, Age: 45 years, Occu: Head Constable No.1884, AR, Police Head Quarters, Hanamkonda.
Sir,
Please take notice that, the plaintiff filed the above suit along with application for the relief of temporary injunction against you and the other defendants. As per the orders of the Hon'ble Court, the plaintiff sent the notices and summons to you several times, but you willfully avoid/evade to receive the same. As a last chance, the Hon'ble Court fixed the date and time on 11-07-2024 at 10.30 a.m., for your appearance. You must be appear before the Hon'ble Court, either in person or duly appointed counsel, failing which, the matter will be decided in your absence, by setting you ex parte.
// By order of the Hon'ble Court //
Dt:27-06-2024
Sd/- SAINDLA NAGARAJU
Advocate,
H.No.21-5-42/L/A/1, GMR Venture, Manjoor Nagar, Bhupalpally, Jayashankar Bhupalpally District

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, MASHUQ RABBANI SOHAIL MOHAMMED (New Name) previously called MOHAMMED M R SOHAIL (Old Name) and Residing at H.No. 16-1-846, SRR Thota, Kareemabad, Warangal Dist. T.S., India Solemnly declare.
NTW-000

CHANGE OF NAME
I, SHAMSHUDDIN SULTAN ALI DHANANI, R/o. 8-9-183, Polavari Street, Sadashiva Nilayam, Warangal, Telangana. Changed My Name as SHAMSHUDDIN DHANANI.
NT-328263

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి

- మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- హనుమకొండ కలెక్టరేట్ ముందు సీఐటీయూ ధర్నా

కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

హనుమకొండ, జూన్ 27 : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం హనుమకొండ కలెక్టరేట్ ముందు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్, ప్రధాన కార్యదర్శి టీ ఉప్పలయ్య ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయన్నారు. కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని అన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.21వేల వేతనం ఇస్తుంటే తెలంగాణలో మాత్రం రూ.16వేలు ఇస్తున్నారన్నారు. కనీస వేతనాల అమలు, క్రమబద్ధీకరణ కోసం కార్మికులంతా ఐక్యంగా ఉద్యమాలు చేయడానికి సిద్ధం కావాలని రమేశ్ పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ పీ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పనిముట్లు, మాస్కులు, చెప్పులు, గ్లౌజ్‌లు సబ్బులు, కొబ్బరి నూనె, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్స్ ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు అమలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కనీస వేతనాలు, పని భద్రత కల్పిస్తామని చెప్పిన సీఎం రేపు హనుమకొండ పర్యటనలో ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు.

గ్రేటర్ కార్పొరేషన్ కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, సర్కిల్ కార్యాలయం ముందు ఉన్న గుంత

సర్కిల్ కష్టాలు

- కార్యాలయంలో కనీస వసతులు లేక ఇబ్బందులు
- పట్టించుకోని గ్రేటర్ ఉన్నతాధికారులు

వరంగల్, జూన్ 27 : గ్రేటర్ కార్పొరేషన్ కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయంలో కనీస వసతులు లేకపోవడంతో అక్కడికి వచ్చే ప్రజలతో పాటు అందులో పనిచేసే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సర్కిల్ కార్యాలయానికి వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 24 డివిజన్లు, విలీన గ్రామాల ప్రజలు వివిధ పనుల కోసం వస్తుంటారు. కార్యాలయానికి వెళ్లే మెట్ల ముందు డ్రైనేజీ తవ్వడంతో పెద్ద గుంత ఏర్పడింది. దానిపై ఇనుప గ్రిల్ వేయడంతో దివ్యాంగులు, వృద్ధులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సుమారు వంద మంది ఉద్యోగులు కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్నారు. అయినా కార్యాలయంలో తాగునీరు అందుబాటులో లేదు. మరుగుదొడ్లు, మూత్రశాలలు అధ్వానంగా ఉన్నాయి. ఉద్యోగులు భోజనం చేయాలంటే బయటి నుంచి తాగునీటి బాటిల్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా గ్రేటర్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు సర్కిల్ కార్యాలయంలో సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

కాజీపేట, జూన్ 27 : పట్టణంలోని మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాజీపేట పట్టణం 47వ డివిజన్ బాపూజీనగర్‌లోని అల్ఫా ఓ మేగా హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరం లో శిక్షణ పొందిన మహిళలకు ట్రస్ట్ చైర్మన్ జాన్ మార్కండేయ అధ్యక్షతన కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ, ఎంపీ సమతారాజు, నిఖిల్‌జాన్ పాల్గొన్నారు.

'ప్రైవేట్ హాస్పిటల్స్‌ను ప్రోత్సహించొద్దు'

హనుమకొండ చౌరస్తా, జూన్ 27 : వైద్యం పేరుతో ప్రజలను దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పటల్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రోత్సహించొద్దని, ప్రభుత్వ హాస్పిటల్లో మౌలిక వసతులు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుగ్గెల తిరుపతి డిమాండ్ చేశారు. హనుమకొండలో ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ హాస్పిటళ్లు వైద్యం కోసం వచ్చేవారిని పరీక్షలు, మెడిసిన్, స్కానింగ్‌ల పేరుతో దోపిడీ చేస్తున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డాడు. ప్రజలను దోచుకునే ప్రైవేట్ హాస్పిటల్‌ను ప్రారంభించడం అంటే వారి దోపిడీని ప్రోత్సహించినట్లే అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు ప్రైవేట్ హాస్పిటల్స్ వ్యాపారంపై ప్రశ్నించాలి తప్ప, వారికి అనుకూలంగా వ్యవహరించడం వల్ల వారి దోపిడీకి వత్తాసు పలికినట్లు అవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నోముల కిశోర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి పాల్గొన్నారు.

కాజీపేట చౌరస్తాలో సుందరీకరణ పనులు పూర్తి

రేపు ప్రారంభించనున్న సీఎం

కాజీపేట చౌరస్తాలో ప్రయాణికుల ఆకృతులతో ఏర్పాటు చేసిన విగ్రహాలు

కాజీపేట, జూన్ 27 : కాజీపేట చౌరస్తాలో స్మార్ట్‌సిటీలో భాగంగా చేపట్టిన సుందరీకరణ పనులు పూర్తి అయ్యి ప్రారంభానికి సిద్ధమయ్యాయి. గ్రేటర్ వరంగల్ ముఖ ద్వారానికి ముఖ్య ద్వారంగా ఉన్న కాజీపేట చౌరస్తా, ప్రధాన రహదారిలో కుడా, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా చేస్తున్న అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాంగణంలో ప్రయాణికుల విధంగా వివిధ ఆకృతుల (భంగిమల)తో చేపట్టిన విగ్రహ నిర్మాణాలు బాటసారులను ఆకర్షిస్తున్నాయి. విగ్రహ ప్రాంగణం చుట్టూ కాంతివంతమైన విద్యుత్ లైటింగ్‌లు, పచ్చటి మొక్కలు, గడ్డిని అందంగా పేర్చారు. మిగిలిన చిన్న చిన్న పనులను అధికారులు దగ్గరుండి పూర్తి చేయిస్తున్నారు. రేపు సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా కాజీపేట చౌరస్తా సుందరీకరణ పనులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.

అర్ధరాత్రి బొగ్గులారీ బీభత్సం

కమలాపూర్, జూన్ 27 : మండలంలోని ఉప్పల్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి బొగ్గులారీ బీభత్సం సృష్టించింది. విద్యుత్ స్తంభాలను ఢీ కొట్టి ఖాళీగా ఉన్న ఇంట్లోకి దూసుకెళ్లి బోల్తాపడింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. భూపాలపల్లి నుంచి ఉప్పల్ రైల్వేయార్డుకు ఓవర్ లోడ్‌తో వస్తున్న బొగ్గులారీ డ్రైవర్ అజాగ్రత్త వల్ల మూలమలుపు వద్ద రోడ్డు దిగడంతో ఎదురుగా ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొట్టి పక్కనే ఖాళీగా ఉన్న ఇంట్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ క్షేమంగా బయటపడగా పక్కనే ఉన్న మరో ఇంట్లోని వ్యక్తులు భయాందోళనతో కేకలు వేశారు.

ఉప్పల్‌లో బోల్తాపడిన బొగ్గు లారీ

కాగా, ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. కరెంటు నిలిచిపోగా విద్యుత్ అధికారులు వెంటనే స్తంభాలు వేసి విద్యుత్ సరఫరా చేశారు.

శాయంపేట ఎంపీపీ తిరుపతిరెడ్డి అరెస్టు

- దళిత బంధు, ఎంజేపీలో సీట్లు ఇప్పిస్తానని మోసం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

శాయంపేట, జూన్ 27 : ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డితో పాటు మరొకరిని పోలీసులు అరెస్టు చేశారు. దళిత బంధు పథకం, ఎంజేపీలో సీటు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేసిన ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు ఎంపీపీపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపారు. మాందారి పేటకు చెందిన ముక్కెర రమేశ్ 2022లో దళిత బంధు పథకానికి అప్లయ్ చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన ఎంపీపీ ప్రగతి సింగారం గ్రామానికి చెందిన పంగ ఇంద్రయ్యతో కలిసి ముక్కెర రమేశ్ నుంచి డబ్బులు వసూలు చేయాలని కుట్ర పన్నారు. ఈ క్రమంలో ఇంద్రయ్య సూచన మేరకు ఎంపీపీని రమేశ్‌కు కలువగా, దళిత బంధు పథకం రావాలంటే రూ.2లక్షలు చెల్లించాలని చెప్పాడు. దీన్ని నమ్మిన రమేశ్ ఇంద్రయ్యకు ఫోన్ పే ద్వారా రూ.50వేలు, నగదు రూ.50 వేలు మొత్తం రూ.లక్ష చెల్లించి ఎంపీపీకి ఇవ్వాలని చెప్పాడు. అలాగే మహాత్మా జ్యోతిబా పూలే గురుకులంలో సీట్లు ఇప్పిస్తానని మాందారిపేట, పరకాల మండలం మల్లక్కపేటకు చెందిన మరో ముగ్గురి నుంచి ఎంపీపీ తిరుపతిరెడ్డి రూ.50 వేలు వసూలు చేశాడు. డబ్బులు తీసుకుని కూడా పని చేయకపోవడంతో బాధితులు తమ డబ్బులు ఇవ్వమని అడిగితే ఎంపీపీ తిరుపతిరెడ్డి రేపు మాపు అంటూ తిప్పుతున్నాడు. ఇలా రెండేళ్లు గడవడంతో బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎంపీపీ తిరుపతిరెడ్డి, పంగ ఇంద్రయ్యను అరెస్టు చేసి 14 రోజుల రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

'అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు'

ఫీజుల వివరాలు తెలుసుకుంటున్న ఎంపీడీవో, ఎంఈవో

పరకాల, జూన్ 27 : ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, ఎంఈవో రమాదేవి హెచ్చరించారు. ప్రైవేట్ పాఠశాల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు విక్రయిస్తున్నారనే ఫిర్యాదుల మేరకు పట్టణంలోని ఎస్ఆర్ పాఠశాలను తనిఖీ చేశారు. ఫీజుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులు, విద్యార్థులకు కల్పించిన వసతులు, ఉపాధ్యాయుల అర్హతలు, స్కూల్ బస్సుల డ్రైవర్ల లైసెన్స్‌లను పరిశీలించారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నామాని సాంబయ్య పాల్గొన్నారు.

ఉద్యోగులకు ప్రగతిచక్రం అవార్డులు అందజేస్తున్న ఆర్ఎం విజయభాను

'విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి'

హనుమకొండ చౌరస్తా, జూన్ 27 : ప్రతి ఉద్యోగి తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి సంస్థకు అధిక ఆదాయం తేవాలని ఆర్ఎం విజయభాను సూచించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు గురువారం ప్రగతి చక్రం అవార్డుల పంపిణీ కార్యక్రమం హనుమకొండ డీఎం భూక్యా ధరంసింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధిక ఆదాయం తీసుకురావడంతోపాటు పొదుపుగా ఇంధనం వాడిన ఉద్యోగులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరచిన ఉద్యోగుల పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్ లలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల పిల్లలను సన్మానించారు. డిప్యూటీ ఆర్ఎం(వో) భాను కిరణ్, హనుమకొండ డిపో ట్రాఫిక్ సూపర్‌వైజర్ నజియా సుల్తానా, మెకానికల్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు, కేసు నమోదు

కాజీపేట, జూన్ 27 : విధులు నిర్వర్తిస్తున్న ఓ ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను కారు డ్రైవర్ అకారణంగా తిట్టి కొట్టినందుకు కాజీపేట పోలీస్ స్టేషన్‌లో గురువారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ వన్ డిపో ఆర్టీసీ బస్సు డ్రైవర్ కొలిపాక రవి ఈ నెల 25న ఉదయం హైదరాబాద్ ఉప్పల్ నుంచి హనుకొండకు సూపర్ లగ్జరీ బస్సు నడుపుకుంటూ వస్తున్నాడు. కాజీపేట పట్టణం బాపూజీనగర్ కృష్ణవేణి పాఠశాల సమీపంలో వెనుకాలే వచ్చిన కారు డ్రైవర్ బస్సును లెఫ్ట్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేసి బస్సు ముందు అడ్డంగా ఆపాడు. దీంతో డ్రైవర్ బస్సును ఆపగా, కారు డ్రైవర్ బస్సు ఎక్కి డ్రైవర్ సీట్‌లో ఉన్న డ్రైవర్‌ను బూతులు తిడుతూ దాడి చేశాడు. బస్సు ప్రయాణికులు ఇద్దరు వచ్చి ఆపినా వినలేదు. కారు డ్రైవర్ మడికొండ, వినాయక నగర్‌కు చెందిన రాకేశ్‌గా గుర్తించినట్లు తెలిపారు. డ్రైవర్‌తో పాటు ప్రయాణికులను తిట్టిన కారు డ్రైవర్ రాకేశ్‌పై చర్యలు తీసుకోవాలని బస్సు డ్రైవర్ రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

కోగిల్వాయిలో ఇరువర్గాల ఘర్షణ

దామెర, జూన్ 27 : మండలంలోని కోగిల్వాయిలో ఇరువర్గాలు ఘర్షణ పడడంతో ఒకరు గాయపడ్డారు. స్థానికులు గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ సమీపంలోని గుట్ట వద్ద ఇదే గ్రామానికి చెందిన కొంతమంది అక్రమంగా మొరం తీసి నగరానికి టిప్పర్లలో తరలిస్తున్నారు. దీన్ని కొందరు గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో మొరం తీస్తున్న వ్యక్తులకు అడ్డుకున్న వ్యక్తులకు మధ్య ఘర్షణ జరిగింది. రామకృష్ణ కాలుకు తీవ్ర గాయమైంది. ఇరువర్గాలు దామెర పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసుకున్నాయి.

పేదలకు అందుబాటులో దహన సంస్కార చార్జీలు

ఇన్‌చార్జి సీడీఎంఏ వీపీ గౌతమ్

వరంగల్, జూన్ 27 : మోడల్ వైకుంఠధామంలో పేదలకు అందుబాటులో దహన సంస్కార చార్జీలు ఉండాలని ఇన్‌చార్జి సీడీఎంఏ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి నగర పర్యటన నేపథ్యంలో ఆయన గ్రేటర్ పరిధిలోని మోడల్ వైకుంఠధామం, బయో బయోమైనింగ్ ప్రాంతాలను కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. 57వ డివిజన్‌లోని మోడల్ వైకుంఠధామాన్ని పరిశీలించిన ఆయన నిర్వహణ బాధ్యతలను చూస్తున్న స్వయం సహాయక మహిళా సంఘాలతో మాట్లాడారు. దహన సంస్కారాలకు ఎంత చార్జీలు వసూలు చేస్తున్నారు? ఫోన్‌పే, గూగుల్ పే, జీడబ్ల్యూఎంసీ యాప్ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ ఉందా? అని ఆడిగారు. లేకుంటే అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మరణాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు గ్రేటర్‌కు అందించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను పరిశీలించిన ఆయన త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రాంపూర్ డంపింగ్ యార్డ్‌లో పర్యటించిన ఆయన బయోమైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. బయోమైనింగ్ నత్తనడకన సాగుతున్న కారణాలను అడిగి తెలుసుకున్నారు. బయోమైనింగ్ పూర్తయిన ప్రాంతాన్ని రెడిమినేషన్ చేయాలన్నారు. ఆ స్థలాన్ని పూల మొక్కలు, గ్రీనరీతో సుందరీకరించాలన్నారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, హెచ్‌వో రమేశ్, టీపీఆర్‌వో కోలా రాజేశ్‌కుమార్, ఈఈలు సంజయ్‌కుమార్, శ్రీనివాస్, డీఈ రవికుమార్, ఏఈ హరికుమార్ ఉన్నారు.

బయోమైనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న వీపీ గౌతమ్

పాఠశాల పైనుంచి పడి విద్యార్థికి తీవ్ర గాయాలు

దామెర, జూన్ 27 : దామెర సమీపంలోని ఏకశిల హైస్కూల్‌కు చెందిన ఏడో తరగతి విద్యార్థి కౌటం త్రినాథ్(12) పాఠశాల రెండో అంతస్తు నుంచి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడని ఎస్సై కొంక అశోక్ గురువారం తెలిపారు. బుధవారం రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోగా రెండు కాళ్లు విరిగాయి. పాఠశాల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ కొండల్‌రెడ్డి, వార్డెన్ ప్రభాకర్ నిర్లక్ష్యంతోనే తన కొడుకు త్రినాథ్ తీవ్రంగా గాయపడ్డాడని బాలుడి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక సాయం

కమలాపూర్, జూన్ 27 : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన నంద నాగరాజు ఇటీవల మృతి చెందగా, కమలాపూర్ జై హనుమాన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు రూ.18వేల ఆర్థికసాయం చేసినట్లు గురువారం ఆటో యూనియన్ అధ్యక్షుడు కూనూరి రవి తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు లింగమూర్తి, సాంబయ్య, తిరుపతి, రాజు, సారంగం, సంపత్, ధనుంజయ్, బాబు, సర్వేశ్వర్, భిక్షపతి, సురేశ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మరమ్మతులు

- రేపు సీఎం రాకతో ఆగమేఘాల మీద పనులు
- చెత్తాచెదారం తొలగింపు
- గోడలకు రంగులు

గోడలకు రంగులు వేస్తున్న కార్మికులు

హనుమకొండ, జూన్ 27 : రాష్ట్ర ముఖ్యమంత్రి రేపు హనుమకొండ పర్యటనలో భాగంగా కలెక్టరేట్‌లో సమీక్షించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టరేట్‌లో మరమ్మతులు చేపట్టారు. కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరం, వివిధ కార్యాలయాల గోడలకు, కిటికీలకు ఉన్న స్టిక్కర్లు తొలగించడంతోపాటు గోడలకు రంగులు వేశారు. అదేవిధంగా సమావేశ మందిరంలో సైతం రంగులు వేసి మెరుగులు దిద్దారు. కలెక్టరేట్ ఆవరణలో గార్డెన్, పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం, కలుపు మొక్కలను తొలగించారు. ముఖ్యంగా సంవత్సర కాలంగా చెడిపోయి పనిచేయని లిఫ్ట్‌కు సైతం సీఎం వస్తుండటంతో మరమ్మతులు చేశారు. కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు కలెక్టరేట్‌లోని చెత్తాచెదారం పేరుకుపోతుందని, లిఫ్ట్ పని చేయడం లేదని మొర పెట్టుకున్నప్పటికీ పట్టించుకోని యంత్రాంగం సీఎం రాకతో మరమ్మతులు చేయడం, చెత్తాచెదారం తొలగించడం, రంగులు వేయడం కొస మెరుపు.

పేదోడి ఇంటిని కూల్చివేసిన అధికారులు

అక్రమ నిర్మాణం పేరిట కూల్చివేత

కమలాపూర్, జూన్ 27 : ఉండామంటే ఇల్లు లేదు. ఇరవై ఏండ్లుగా గుడిసె వేసుకుని నివాసం ఉంటున్న. బిడ్డ పెండ్లి ఉందని రూ.4లక్షల ఖర్చు పెట్టి చిన్న గది నిర్మించుకున్న. ఆ గదిని కూల్చివేశారని కన్నీటి పర్యంతమయ్యారు. బాధితుల కథనం ప్రకారం.. మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన ఎండీ షర్ఫొద్దీన్ దంపతులకు ఐదుగురు ఆడపిల్లలు ఉన్నారు. ఆస్తిపాస్తులు లేకపోవడంతో కూలి పనిచేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇటీవల కూతురు పెండ్లి ఖాయమైందని బంధువులు వస్తే ఉండేందుకు ఇల్లు లేదని గ్రామంలోని పెద్దలను ఆశ్రయించారు. ఒకే గది కదా నిర్మించుకొమ్మని పెద్దమనుషులు చెప్పారు. షెడ్డు నిర్మిస్తున్నప్పుడు అధికారులు ఆపలేదు. నిర్మాణం పూర్తి చేశాక జీపీ అధికారులు నోటీసులు ఇచ్చి సమయం కూడా ఇవ్వకుండా కూల్చివేశారు. ఒకే గది కట్టుకున్నా.. కూతురు పెండ్లి ఉంది కూల్చువద్దంటూ అధికారులను వేడుకున్నా కనికరించలేదు. గ్రామంలో ఎంతో మంది ప్రభుత్వ భూమి కబ్జాచేసి నిర్మాణం చేసుకున్నా పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు తనలాంటి పేదోడు ఒక గది నిర్మిస్తే కూల్చివేయడం దారుణమన్నారు. నిర్మాణంలో ఆ